www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
మంగళవారం | 07 | జూలై | 2026 | పేజీలు: 08



## లాభాల బాటలో పాలమూరు
# కోపరేటివ్ అర్బన్ బ్యాంకు
### బ్యాంక్ చైర్మన్ కండె కుమారస్వామి

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** మహబూబ్ నగర్ నడిబొడ్డున 1998లో ఏర్పడ్డ ఈ బ్యాంక్ 28 సంవత్సరాల్లోనే ఘననీయమయిన లాభల్లో నడుస్తుందని బ్యాంక్ చైర్మన్ కండె కుమారస్వామి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరములో ఒక కోటి 29 లక్షలు నికర లాభంతో పాటు 55 కోట్ల రూపాయలు లోన్ గా సభ్యులకు ఇవ్వడం జరిగింది.. అంతే కాకుండా దాదాపు 60 కోట్ల డిపాజిట్ లు ఈ సంఘం సభ్యులతో సేకరించి.. దాదాపు 3.5 కోట్ల కు పైగా వాటాలు కలిగి సంఘం సభ్యుల కు 25% డివిడెంట్ ను ఇవ్వడం జరిగింది.రాబోయే సంవత్సరాలల్లో ఉమ్మడి మహబూబ్ నగర్ లోని జోగులాంబ గద్వాల్, వనపర్తి, నారాయణ పేటలో ..మిగతా 2లో

## అర్జీలను సత్వరమే
# పరిష్కరించాలి
### కలెక్టర్ కె. హరిత



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అర్జీదారులు సమర్పించి న దరఖాస్తులను శాఖల వారీగా, క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, జిల్లా రెవెన్యూ అధి కారి దాసరి వేణుతో కలసి కలెక్టర్ పాల్గొని అర్జీల స్వీకరణ చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ..మిగతా 2లో



## వేగిరంగా
# మేడారం ప్రగతి
## పెండింగ్ పనులు గడువులోగా పూర్తి చేయాలి

- మేడారం మాస్టర్ ప్లాన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి
- మంత్రి సీతక్క ఆదేశం
- యూరియా సరఫరా, వరద నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలి
- సీఎం పర్యటనకు అభివృద్ధి పనులతో సమగ్ర కార్యాచరణ
- శాఖల సమన్వయంతో జిల్లా అభివృద్ధిని వేగవంతం చేయాలి



**ములుగు, అక్షిత ప్రతినిధి:** మేడారం సమ్మక్క--సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులు, మాస్టర్ ప్లాన్ అమలును వేగవంతం చేయడంతో పాటు జిల్లాలో కొనసాగుతున్న పెండింగ్ అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఘడే హేమంత్ ..మిగతా 2లో



# అభివృద్ధి పేరిట ఇసుక దందా
### అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర





**అక్షిత ప్రతినిధి, భూపాలపల్లి :** అనుమతి లేకుండా భారీ స్థాయిలో ఇసుక రవాణా జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దురదృష్టకరమని బిఆర్ఎస్ నాయకులు, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి విమర్శించారు. టేకుమట్ల మండలం, బూర్గుపల్లి గ్రామంలోని మానేరు వాగులో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై ప్రజలు ..మిగతా 2లో

## 'ప్రజావాణి' దరఖాస్తులను
# పెండింగ్‌లో ఉంచొద్దు
### కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్, అక్షిత బ్యూరో :** ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా అత్యంత ప్రాధాన్యమిచ్చి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో షర్మిల, వివిధ శాఖల జిల్లా అధికారులతో ..మిగతా 2లో

## అభివృద్ధి పేరిట ఇసుక దందా



**మొదటి పేజీ తరువాయి...**

ప్రజాప్రతినిధుల నుంచి అందిన సమాచారం మేరకు భూపాల పల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించారు.కొడవటంచ్ఛ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ అభివృద్ధి పేరుతో అనుమతి లేకుండా వాగు నుంచి ఇసుక తరలిస్తున్న లారీలను ఆయన అడ్డుకుని అధికారులను ప్రశ్నించారు.ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పేరుతో ఇసుకను ప్రయివేట్ కాంట్రాక్టర్ల కమిషన్లకు ఆశపడి దారాదత్తం చేస్తున్న తీరుపై మండిపడ్డారు.వాగులో నుంచి ఇసుక తవ్వకాలకు ఎవరి ప్రమేయంతో మీరు అనుమతి ఇచ్చారని తహసీల్దార్, సీఐలను ప్రశ్నించారు.ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇసుక మాఫియా విచ్చలవిడిగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.

అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, ఇసుక తరలిస్తున్న లారీలను సీజ్ చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రజా సంపదను కొల్లగొట్టే అక్రమ ఇసుక దందాను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు.అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమాలను పూర్తిగా అరికట్టాలని కోరారు. లేకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

## లాభాల బాటలో పాలమూరు కోపరేటివ్ అర్బన్ బ్యాంకు



**మొదటి పేజీ తరువాయి...**

త్వరలోనే బ్రాంచ్‌లు ఏర్పాటు చేస్తామని బ్యాంక్ చైర్మన్ కండె కుమారస్వామి తెలిపారు.ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా విచ్చేసి న జిల్లా సహకార అధికారి కృష్ణ మాట్లాడుచూ లాభాల బాటలో ఉన్న ఈ పాలమూరు అర్బన్ బ్యాంక్ త్వరలోనే మల్టీస్టేట్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ గా ఆవిష్కరణ కావాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో ఆడిట్ అధికారికే టైటస్ పాల్, బ్యాంక్ సీఈఓ రాజేంద్ర కుమార్ సహకార శాఖ ఉద్యోగులు కల్పనా, దివ్య మరియు బ్యాంక్ డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## 'ప్రజావాణి' దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దు



**మొదటి పేజీ తరువాయి...**

కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 169 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 67, కరీంనగర్ నగరపాలికకు 54 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.




# వేగిరంగా మేడారం ప్రగతి



**మొదటి పేజీ తరువాయి...**

సహదేవరావుతో కలిసి మేడారం ఆలయ అభివృద్ధి, ఐడీఓసీ పనుల పురోగతి, రామచంద్రపురం భూసర్వే, పైలాన్ నిర్మాణం, వర్షాకాల పరిస్థితులు, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సన్నాహాలు తదితర అంశాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు.

**'మేడారం మాస్టర్ ప్లాన్‌ను సమగ్రంగా అమలు చేయాలి': మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

మేడారం ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. భూసేకరణ, రహదారుల విస్తరణ, క్యూ లైన్ల పునర్వ్యవస్థీకరణ, అతిథి గృహాలు, ఆసుపత్రి, కాటేజీలు, పార్కింగ్, పారిశుధ్య సదుపాయాలతో సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. ప్రకృతి అందాలను పరిరక్షిస్తూ మేడారాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

**'సీఎం పర్యటనకు అభివృద్ధి పనులు సిద్ధం చేయాలి'**

రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రహదారుల అభివృద్ధికి రూ.6,000 కోట్ల విలువైన పనులకు టెండర్లు పూర్తయ్యాయని తెలిపారు. ముఖ్యమంత్రి ములుగు పర్యటన సందర్భంగా పంచాయతీరాజ్ రోడ్లు, నూతన కలెక్టరేట్, మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్, కేంద్రీయ విద్యాలయం, పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్, కరకట్టల నిర్మాణం వంటి ప్రధాన పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

రామచంద్రపురం రీసర్వే, పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్, రామప్ప--లక్నవరం పైప్‌లైన్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. జంపన్న వాగులో ఏడాది పొడవునా నీరు ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు యూరియా కొరత లేకుండా తగిన నిల్వలు, సరఫరా ఉండేలా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.

**'వర్షాలపై ముందస్తు చర్యలు తీసుకోవాలి'**

భారీ వర్షాలు, వరదల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని మంత్రి సూచించారు. లోతట్టు ప్రాంతాలు, వాగులు, వంకల పరిసర గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, గర్భిణీలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారిని అవసరమైతే ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి కలుషితాన్ని నివారిస్తూ గ్రామీణ నీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.

**'పెండింగ్ బిల్లుల చెల్లింపులకు చర్యలు'**

సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు ముందే మేడారం ఆలయానికి సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రైతుబంధు, ఉద్యోగుల జీతాల చెల్లింపులు పూర్తయిన వెంటనే పెండింగ్ బిల్లుల విడుదలకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా, అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జీ, ఎం.సంపత్ రావు, ప్రజాప్రతినిధులు, పూజారుల సంఘం ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



**మొదటి పేజీ తరువాయి...**

వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, చట్ట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వాంకిడి మండలం, తేజాపూర్ గ్రామానికి చెందిన నగారే శ్యాంరావు అనే వ్యక్తి తనకు దివ్యాంగుల పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు.

తిర్యాణి మండలం, అవలగూడ గ్రామానికి చెందిన బుర్క వెంకటి తనకు గతంలో వస్తున్న పింఛన్ ఆగిపోయిందని, కావున తిరిగి పునరుద్ధరించాలని దరఖాస్తు చేసుకున్నారు. రెబ్బెన మండలం, వంకులం గ్రామానికి చెందిన శ్రీరాముల పార్వతి అనే మహిళ తమ తండ్రి గారి పేరిట గల భూమిని ఇతరులు అక్రమంగా ఆక్రమించుకున్నందున తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు.

కాగజ్‌నగర్ మండలం అంకుశాపూర్ కు చెందిన చునార్కార్ మురళీబాయి తన భూమి పట్టా గురించిన సమస్యపై దరఖాస్తు చేసుకున్నారు.కాగజ్‌నగర్ మున్సిపాలిటీ, రాంనగర్ మహిళ తమ కాలనీలో గల రహదారిని ఆక్రమించి ఇల్లు నిర్మాణం చేస్తున్నందున చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు.

తిర్యాణి మండలం, భీంభినిగూడ కు చెందిన కోవ పెద్ద రాజు తమ పట్టా భూమిలో ఎలాంటి ఒప్పందం లేకుండా పాఠశాల భవన నిర్మాణం చేపట్టడంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.కాగజ్‌నగర్ మండలం, గువ్వలగుండి గ్రామానికి చెందిన గోవింద్ లాల్ తమ పట్టా భూమికి నష్టపరిహారం ఇప్పించాలని దరఖాస్తు సమర్పించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# అటు అన్నదమ్ములు ఇటు బావబామ్మర్దులు


# రాజ్యమేలుతున్నారు

**చిట్యాలో బిఆర్ఎస్ నాయకుల ధర్నా**

**మక్కల కొనుగోలులో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి**

**యూరియా యాప్ రద్దు చేయాలి**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి..**



**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి** రాష్ట్రంలో సీఎం అన్నదమ్ముల రాజ్యం నడుస్తుంటే, భూపాలపల్లి నియోజకవర్గం లో ఎమ్మెల్యే బామ్మర్దుల రాజ్యం కొనసాగుతోందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తీవ్రంగా విమర్శించారు చిట్యాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొన్నారు..ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన మక్కలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించేందుకు సొంతంగా హమాలీ, రవాణా తదితర ఖర్చులు భరించినప్పటికీ, గోదాంలలో స్థలం లేదని చెప్పి ఒక చోటు నుంచి మరో చోటుకు తిప్పి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులకు చెల్లించాల్సిన బిల్లుల్లో అక్రమంగా కోతలు విధించి ఒక్కో రైతుకు సుమారు రూ.10 వేల వరకు నష్టం కలిగించారని ఆరోపించారు..ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని,రైతులకు రావాల్సిన మొత్తాన్ని పూర్తి స్థాయిలో చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**యూరియా యాప్ తో అన్నదాతలకు కష్టాలు**

యూరియా పంపిణీలో అమలుచేస్తున్న యాప్ విధానం వల్ల సెల్‌ఫోన్ వినియోగం తెలియని, సాంకేతిక పరిజ్ఞానం లేని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గండ్ర వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న సులభమైన విధానంలోనే యూరియా పంపిణీ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రంలో సీఎం అన్నదమ్ముల రాజ్యం నడుస్తుంటే, భూపాలపల్లి నియోజకవర్గం లో ఎమ్మెల్యే బామ్మర్దుల రాజ్యం కొనసాగుతోందని విమర్శించారు.రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.రైతుల హక్కులను కాపాడేందుకు బిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ ధర్నా లో చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు..

## హమాలీ కార్మికులు ఐక్యతతో హక్కుల సాధన కోసం కృషి చేయాలి

**: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, జూలై 6:** రాష్ట్రవ్యాప్తంగా హమాలీ కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం సివిల్ సప్లై హమాలీ కార్మికుల ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్లాపూర్‌లోని వీఎన్ఆర్ గార్డెన్ హాల్-1లో ఘనంగా సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ హమాలీ కార్మికులకు ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో హమాలీ కార్మికుల సేవలు ఎంతో కీలకమని కొనియాడారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేసిన నిర్వాహకులను అభినందించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నిత్యావసర వస్తువుల సరఫరా వ్యవస్థలో హమాలీ కార్మికులు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా కష్టపడి పనిచేస్తున్న వారి సేవలు సమాజానికి ఎంతో విలువైనవని పేర్కొన్నారు. హమాలీ కార్మికుల సంక్షేమం, భద్రత, జీవనోపాధి మెరుగుదలకు తమ పూర్తి సహకారం ఉంటుందని, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర హమాలీ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి క్యామ మల్లేశం, మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, బీఆర్టీయూ నాయకులు రాముబాబు యాదవ్, హమాలీ సంఘం నాయకులు, కార్మికులు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనసంగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు




**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి** కొందుర్గు మండల కేంద్రంలో భారతీయ జనసంగ్ వ్యవస్థాపక నేత, మహోన్నత జాతీయవాది, విద్యావేత్త డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా బీజేపీ కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత రెడ్డి ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశ సమైక్యత, జాతీయ సమగ్రత కోసం డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశ ప్రయోజనాల కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని, "ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు ఉండరాదు" అనే ఆయన సంకల్పం దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోయిందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా దేశ సమైక్యతను మరింత బలోపేతం చేస్తూ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. యువత ఆయన దేశభక్తి, సేవా తత్వాన్ని ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుశీడేటి శివారెడ్డి, పర్వతాపూర్ సర్పంచ్ బోయ అశోక్, నాయకులు కారుకొండ సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శులు చందు, కార్తీక్ యాదవ్, సుభాన్ రెడ్డి, గాలి శివకుమార్, గోపి నరసింహ, చిట్యాల నర్సింలు, దాసరి వెంకటయ్య, రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత దాస్యం ప్రణయ్ భాస్కర్‌కి ఘన నివాళి



**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** మాజీ మంత్రివర్యులు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ దాస్యం ప్రణయ్ భాస్కర్ జయంతి--వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు, ప్రణయన్న ఆప్తులు, అభిమానులతో కలిసి సుబేదారిలోని ప్రణయ్ మార్గ్ వద్ద ఏర్పాటు చేసిన వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నినాదాల నడుమ ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రణయ్ భాస్కర్ ప్రజా సేవలు, కార్మిక ఉద్యమాలకు అందించిన విశిష్ట సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల కోసం నిరంతరం పనిచేయాలని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రణయ్ భాస్కర్ సతీమణి దాస్యం సబిత భాస్కర్ , కుమారుడు, కోడలు డా. దాస్యం అభినవ్ భాస్కర్, మాధురి, కుమార్తె అపూర్వ , వడ్డేపల్లి వాసులు, ప్రణయన్న ఆప్తులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ నాయకుడు కొడారి రవి జన్మదిన వేడుకలు



**కాశీబుగ్గ , అక్షిత న్యూస్ :**గరంలోని కాశీబుగ్గ 20 వ డివిజన్ మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు కొడారి రవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. పుట్టినరోజు వేడుకలు వరంగల్ తూర్పు తెలంగాణ ఉద్యమ నాయకుల మధ్యన కొడారి రవి పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు పోలేపాక ప్రశాంత్ ,పులి సురేష్ ,బొలిశెట్టి అశోక్, రాం పెల్లి శ్రీనివాస చారి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్, మామిడాల సత్య ప్రకాష్, డాక్టర్ తుమ్మ హరీష్, కావేటి మురళి జన్ను అరుణ్, రాగుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్



**రాయపర్తి అక్షిత ప్రతినిది** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కత్తి కుమారస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన నేపథ్యంలో, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను అందజేశారు. ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం, ఒక ఆయిల్ క్యాన్‌ను సహాయంగా అందించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, స్థానిక నాయకులు గట్టు నర్సింహాచార్యులు, కత్తి రవీందర్, కేమిడి యాకయ్యతో పాటు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY

# సిరిసిల్లలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు



**రాజన్నసిరిసిల్ల, అక్షిత** సిరిసిల్ల పట్టణంలో భారత మాజీ ఉపప్రధాని, నవభారత నిర్మాత బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

**దేశ ప్రగతికి బాబు జగ్జీవన్ రామ్ సేవలు అనన్యం**

ఈ సందర్భంగా ముఖ్య అతిథి నాగుల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ రాజకీయ ప్రస్థానం దేశ చరిత్రలోనే చిరస్మరణీయమైనదని కొనియాడారు. బీహార్ రాష్ట్రంలో మొదటిసారి ఎమ్మెల్యేగా, ఆ తర్వాత ఎంపీగా ఎన్నికై, సుదీర్ఘ కాలం పాటు దేశానికి సేవలందించారని గుర్తుచేశారు. ముఖ్యంగా ఆయన కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పనిచేసిన కాలంలో కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలు తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా దేశాన్ని ఆహార సంక్షోభం నుండి గట్టెక్కించడంలో, హరిత విప్లవాన్ని విజయవంతం చేయడంలో ఆయన పాత్ర మరవలేనిదన్నారు. భారతదేశాన్ని ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిగా మార్చడానికి ఎంతో కృషి చేశారని, 50 సంవత్సరాల పాటు నిరంతరాయంగా పార్లమెంట్ సభ్యుడిగా సేవలందించి ప్రపంచ రికార్డు సృష్టించారని వారు పేర్కొన్నారు."బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనే మనం వారికి ఇచ్చే నిజమైన నివాళి. కులమత రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు, ఆర్టీఏ మెంబర్ సంగీతం శ్రీనాథ్, మున్సిపల్ కౌన్సిలర్లు కూరపాటి శ్రీశైలం, బొడ్డుల శ్రీనివాస్ రాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల జగన్, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొలనూరి రమాదేవి, కాంగ్రెస్ నాయకులు కత్తెర దేవదాసు, రాము, మంగ, కిరణ్ లతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

**బాబు జగ్జీవన్ రామ్‌కు కాంగ్రెస్ నేతల ఘన నివాళి**



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో** మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా సిరిసిల్ల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సూర దేవరాజ్ ఆధ్వర్యంలో సోమవారం గాంధీ చౌక్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను కాంగ్రెస్ నాయకులు స్మరించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రాధాన్యం..

**ప్రజావాణిలో 96 దరఖాస్తుల స్వీకరణ**

**- ఇందిరమ్మ ఇళ్లు--38, భూ సమస్యలు--21, పెన్షన్లు--11 దరఖాస్తులు**

**నిర్ణీత గడువులోగా ప్రతి సమస్యను పరిష్కరించాలని అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశం**



**ములుగు, అక్షిత ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, వాటిలో పేర్కొన్న సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి. హెచ్. మహేందర్ జి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

ప్రజావాణిలో మొత్తం 96 దరఖాస్తులు అందాయి. వాటిలో ఇందిరమ్మ ఇళ్లకు 38, భూ సమస్యలకు 21, పెన్షన్లకు 11, ఇతర శాఖలకు సంబంధించినవి 26 దరఖాస్తులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖలకు పంపించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. అధికారులు ప్రతి వినతిని బాధ్యతగా తీసుకుని, ఆలస్యం లేకుండా నిర్ణీత గడువులో సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్వో రవికుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 41వ వర్ధంతి

**విగ్రహానికి పూలమాలలతో నివాళులు**

**జేపీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకుల నివాళులు**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి** షాద్‌నగర్‌లో భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 41వ వర్ధంతిని పురస్కరించుకుని తాలూకా జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నివాళులర్పించారు. బ్లాక్ ఆఫీస్ ఎదుట ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ దాదాపు 40 సంవత్సరాలు పార్లమెంట్ సభ్యుడిగా, కార్మిక, రక్షణ, వ్యవసాయ శాఖల మంత్రిగా సేవలందించి దేశాభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. చైనా, పాకిస్తాన్ యుద్ధాల సమయంలో రక్షణ శాఖ మంత్రిగా దేశానికి కీలక సేవలు అందించారని గుర్తు చేశారు.

తాలూకా జేఏసీ చైర్మన్ మూలే జనార్ధన్ మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ హక్కులకు రూపకల్పన చేసిన మహానుభావుడైతే, ఆ హక్కులు అమలయ్యేలా పార్లమెంట్‌లో పోరాడిన నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. దళిత, బహుజన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్ మాట్లాడుతూ దేశ ఆర్థికాభివృద్ధి, ఆహార భద్రత, పరిపాలన రంగాల్లో బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, జేఏసీ చైర్మన్ మూలే జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్, నక్క బాల్‌రాజ్ యాదవ్, అర్జున్ కుమార్, బెన్నూరి రమేష్, మందారం నరసింహులు, మాజీ జెడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి, బాధేపల్లి సిద్ధార్థ, జాంగారి రవి, కరోల్ల సురేందర్, తుపాకుల శేఖర్ ముదిరాజు, వావిలాల సుజీవన్, జక్కుల శ్రీనివాస్, సింగపాగా జంగయ్య తదితరులు పాల్గొన్నారు..

# ప్రజావాణికి 25 ఫిర్యాదులు

**డిఎఓ శ్రీనివాస్ శర్మ**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో డిఎఓ జె. శ్రీనివాస్ శర్మ అధ్యక్షతన సోమవారం జరిగిన డివిజన్ స్థాయి ప్రజావాణికి అత్యధిక ఫిర్యాదులు సుమారు 25 వచ్చాయి. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణికి సోమవారం జరిగిన ప్రజావాణిలో మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ కార్యాలయంకు 2, మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయంకు 8, దామరచర్ల తహసీల్దార్ కార్యాలయంకు 5, పెద్దవుర తహసీల్దార్ కు ఒకటి, నిడ్మనూర్ తహసీల్దార్ కు ఒకటి, మిర్యాలగూడ, వేములపల్లి ఎంపిడిఓలకు ఒకొక్కటి, మిర్యాలగూడ మున్సిపాలిటీకి ఒకటి, హౌసింగ్ కార్పొరేషన్ పిడికి ఒకటి, ఎంఎఓ మిర్యాలగూడకు 3, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఇఇ మిర్యాలగూడకు ఒక దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా డిఎఓ శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ హౌసింగ్, భూ సంబంధిత తదితర సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే సంబంధిత అధికారులకు పంపనున్నట్టు తెలిపారు. ప్రతి సోమవారం రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో గ్రామీణ ప్రజల సౌకర్యార్థం ప్రజావాణి నిర్వహిస్తున్నామని ప్రజల అర్జీలు స్వీకరించి సత్వరం పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. అందుబాటులో ఉన్న డివిజన్ స్థాయి అధికారులతో ప్రజావాణిలో

ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఎంఎఓ ఎం.ఋష్యేంద్రమణి, ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ పిఓ వేణుగోపాల్, దామరచర్ల ఐసీడిఎస్ పిఓ శాంతి, ఉద్యానవన శాఖ డివిజన్ అధికారి నసీమా మెహ్రిన్, ఎంపిఓ ఎం.రమేష్, నీటిపారుదల శాఖ ఆర్ అండ్ బి, నీటిపారుదల, ఆర్డబ్ల్యూఎస్, హౌజింగ్ డిఇఇలు శ్రీనివాస్, ఎండి.అహ్మదుల్లా, జనార్దన్, ఏక్సైజు ఎస్ఐ షేక్ పర్వీన్, విద్యుత్ సబ్ ఇంజనీర్ నవీన్, పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్ కి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి



**భద్రాచలం అక్షిత న్యూస్:-** ఏజెన్సీ గిరిజనల నుండి గిరిజన దర్బార్ కు వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి వెంటనే పరిష్కరించాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి,రాహుల్ అధికారులకు ఆదేశించారు. వివిధ సమస్యల పరిష్కారాల కోసం గిరిజనులు పెట్టుకున్న దరఖాస్తులను ఆయన స్వీకరించారు. ఈ నేపథ్యంలో ఏజెన్సీ ఏరియా పరిధిలోని గిరిజనుల సమస్యలతో పాటు తదితర శాఖలకు సంబంధించిన సమస్యలను గిరిజనులు పిఓ దృష్టికి తీసుకువచ్చారు. గిరిజనులు సమర్పించిన ప్రతి దరఖాస్తులను వెంటనే పరిశీలించి నిర్దేశిత గడువులోపు పూర్తి చేసి న్యాయం జరిగేలా సంబంధిత యూనిట్ అధికారులు చర్యలు చేపట్టాలని పిఓ సూచించారు.

ఈ సందర్భంగా పి,ఓ మాట్లాడుతూ,గిరిజన దర్బార్ కార్యక్రమాన్ని గిరిజనుల సమస్యల పరిష్కారానికి సమర్థవంతమైన వేదికగా వినియోగించుకోవాలని తెలిపారు. గిరిజనుల విన్నపాలను కేవలం నమోదు చేయడం కాకుండా వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించి ఫలితాలు సాధించేలా యూనిట్ అధికారులు పనిచేయాలని సూచించారు. యూనిట్ అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యల పరిష్కారాలకు వేగం పెంచాలని, గిరిజనుల నుంచి వచ్చిన ఫిర్యాదుల విషయంలో నిర్లక్ష్యం విడనాడి గిరిజనుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా యూనిట్ అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు.



**గిరిజన దర్బార్ లో స్వీకరించిన దరఖాస్తులు**

గురుకులం పాఠశాల ఈ, ఎం,ఆర్,ఎస్ పాఠశాలలో సీట్లు ఇప్పించుట కొరకు, పోడు భూముల పట్టాలలో పేర్లు మార్పు కొరకు, రైతుబంధు రుణాల కొరకు, భూ సమస్యలు వ్యక్తిగత సమస్యలు పై చదువు చదవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో వ్యవసాయం చేసుకోవడానికి కరెంటు, బోరు, మోటారు ఇప్పించుట కొరకు, మారుమూల గిరిజన గ్రామాలలో మంచినీటి సౌకర్యం కల్పించుట కొరకు, నూతనంగా మత్స్య, ఇసుక సొసైటీలు ఏర్పాటు చేసుకొనుట కొరకు, దీర్ఘకాలిక జబ్బులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి తమ పంట పొలాల్లో బోర్లు వేయించుకోవడానికి అనుమతి కొరకు, సౌర గిరి విద్యుత్ కనెక్షన్లు ఇప్పించుట కొరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించుట కొరకు గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఐ,టీ,డీ,ఏ ఏ,పీ,వో, డె విడి రాజ్, ఎస్ డి సి ఆనంద్ కుమార్, డిడి వెల్ఫేర్ చందన, ఆర్ సి ఓ గురుకులం అరుణ కుమారి, ఈ, ఈ మధుకర్, అడిషనల్ డి ఎం డి హెచ్ ఓ, డా, సైదులు, ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

19oo

# బెంగాల్ మాదిరిగా మన ఓట్లను తొలగించే కుట్ర

**ఓటర్ నమోదు గడువు ఆగస్టు 30వరకు పొడిగించాలి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు**



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో** పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు 90 లక్షల ఓటర్లను తొలగించిన మాదిరిగానే మన రాష్ట్రంలో కూడా సర్ పేరుతో ఓటర్లను తొలగించే కుట్ర జరుగుతుందని ఓటును కాపాడుకోవడానికి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు అన్నారు

సోమవారం బీ వై నగర్ లోని అమృత లాల్ శుక్లా భవన్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ జూన్ 25 నుండి రాష్ట్రంలో అమలవుతున్న సర్ ఓటర్ల నమోదు కార్యక్రమంలో కేవలం 30 శాతం మందికి మాత్రమే ఫారాలు అందాయని ఇంకా70 శాతం మందికి ఫారాలు అందాల్సి ఉందన్నారు నిరక్షరాస్యులైన పేదలు ఫారం నింపలేని పరిస్థితిలో ఉన్నారని చెప్పారు వివిధ సాంకేతిక కారణాలతో పారం సరిగా లేదనే పేరిట ఓటర్లకు తొలగించే ప్రయత్నం జరుగుతుందన్నారు.

2002 సం లో ఓటు షరతు పెట్టడాన్ని ఆయన ఖండించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఏ ఒక్క ఓటుకు నష్టం కలగకూడదన్నారు పేదలకున్న ఏకైక ప్రజాస్వామ్య ఆయుధం ఓటు హక్కు మాత్రమేనని చెప్పారు. దళితులు మైనారిటీలు గిరిజనులు వెనకబడిన తరగతుల ఓట్లు పోయే ప్రమాదం ఉందని చెప్పారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రశ్న రావణ్ అనే జర్నలిస్టును హోంమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతుందని విమర్శించారు కేసు పెట్టి జైల్లో నిర్బంధించడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు ప్రశ్నించడం నేరం కాదని రాజ్యాంగంలో ఆర్టికల్ 19 భావ ప్రకటన స్వేచ్ఛను వ్యక్తం చేస్తుందని చెప్పారు తక్షణమే ప్రశ్న రావణ్ పై పెట్టిన ఉపాకేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు .వర్షాకాలం ప్రారంభమైనందున వైద్యం పేదలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు.

విష జ్వరాలను ప్రభులే అవకాశం ఉన్నందున తక్షణమే డాక్టర్లు మందులు సౌకర్యాలు పేదలకు అందుబాటులో ఉండాలన్నారు .ప్రభుత్వ విద్య వైద్యంపై సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా క్యాంపెయిన్ చేపడుతుందన్నారు సిరిసిల్ల జిల్లాలో కూడా పాఠశాల వైద్యశాల సమస్యలను తెలియజేస్తామని చెప్పారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జవ్వాజి విమల, కోడం రమణ పట్టణ కార్యదర్శి ఎలిగేటి రాజశేఖర్ నాయకురాలు ఆడెపు రజిత తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో ప్రజల సమస్యల స్వీకరణ...

**మూడు వినతులపై సబ్ కలెక్టర్ స్పందన**

**భూమి, పంచాయతీరాజ్, మార్క్‌ఫెడ్‌కు సంబంధించిన అర్జీలు స్వీకరణ**

**సంబంధిత శాఖలకు చర్యల ఆదేశాలు**



**నిర్మల్ అక్షిత బ్యూరో,జూలై 6:--**భైంసా సబ్ డివిజన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చే ఈ కార్యక్రమంలో మొత్తం మూడు వినతులు అందాయి. అందిన వినతుల్లో ఒకటి భూమి సమస్యకు సంబంధించి, ఒకటి పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి, మరొకటి మార్క్‌ఫెడ్ ( డీ. ఎం .మార్క్‌ఫెడ్)కు సంబంధించినది కావడం గమనార్హం. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ సంబంధిత అధికారులకు వినతులను పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలను పారదర్శకంగా, వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి వచ్చిన వినతులను నమోదు చేసి, తదుపరి చర్యల కోసం సంబంధిత శాఖలకు పంపించారు.

# సామాజిక సమానత్వం కోసం పోరాడిన బాబు జగ్జీవన్ రామ్

**తెలంగాణ దళిత సేన**

**ఘన నివాళులు**





**వరంగల్, అక్షిత బ్యూరో:** భారతదేశ అణగారిన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం దేశాయిపేట లోని వారి జంక్షన్ లో తెలంగాణ దళిత సేన వ్యవస్థాపకులు జన్ను అనిల్ కుమార్, కొత్తూరి యాకేందర్ ఆధ్వర్యంలో ఆయన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మావురపు విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బీహార్‌లోని ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన బాబూ జగ్జీవన్ రామ్, జీవితాంతం సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల సాధికారత, వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో హరిత విప్లవానికి గ్రీన్ రేవోల్యూషన్ బాటలు వేసి, ఆహార ధాన్యాల ఉత్పత్తిలో భారత్‌ను స్వయం సమృద్ధం చేశారు. అలాగే, 1971 నాటి భారత-పాక్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా ఆయన అందించిన అద్భుతమైన నాయకత్వం, బంగ్లాదేశ్ ఆవిర్భావానికి, భారతదేశ చారిత్రాత్మక విజయానికి కీలక పాత్ర పోషించారన్నారు.

ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ జన్ను పూర్ణ ప్రసన్న , సామాజికవేత్త డా.పాలడుగుల సురేందర్ , దేశాయిపేట్ పేదలు దౌడు విజయ్ రావు , ఎం, కే,బాబు , కోర్నెల్ , మంద వరప్రసాద్ , జన్ను ప్రసాద్ , డా.గణిపాక క్రాంతి , దౌడు ఏసన్న , వేల్పుల దయాకర్ , కాంగ్రెస్ నాయకులు జన్ను నూతన్ బాబు , సామల భాస్కర్ , పోగుల రాము తదితరులు పాల్గొని విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY

మంగళవారం |07| జులై| 2026

## ఉద్యోగ పెన్షనర్ల హెల్త్ కార్డులు ఈనెల 15లోగా విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెన్షనర్లు ఆందోళనకు సిద్ధం

**రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు వజ్జా శ్రీనివాసరావు మరియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏం సుబ్బయ్య తాళ్లూరి వేణు పెన్షనర్లకు పిలుపు.**




ఖమ్మం /అక్షిత బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం జేఏసీతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం జులై 15 నాటికి ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని లేనిచో ఖమ్మం జిల్లా నుండి పెన్షనర్లు ఆందోళనకు సిద్ధంగా ఉన్నారని వారన్నారు. పిఆర్సి ప్రయోజనాలు ఇవ్వకుండా డిఎలు ప్రకటించకుండా హెల్త్ స్కీమ్ ఉత్తర్వులు విడుదల చేయకుండానే ఉద్యోగ పెన్షనర్ల వేతనాల నుండి కొంత మొత్తాన్ని మినహాయించటం దేశ చరిత్రలో ఎక్కడా లేదని వారన్నారు. ఒకవైపు పెన్షనర్లు ఉద్యోగులు అనేక సమస్యలతో సతమతమవుతున్న ప్రభుత్వం తమ పని తాము చేసుకుంటూ ప్రకటనలతో కాలయాపన చేయడాన్ని వారు తీవ్రంగా నిరసించారు. 2024 తర్వాత ఉద్యోగ విరమణ చేసిన వేలాదిమంది పెర్షనర్లకు నేటి వరకు పూర్తి ప్రయోజనాలు చెల్లించలేదని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కూడా అమలు చేసే పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం లేకపోవడం దురదృష్టకరమని ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగ పెన్షనర్ల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి నెలా ఇచ్చే 2000 కోట్లు సరిపోవటం లేదని ప్రతినెల వందలాదిమంది ఉద్యోగులు రిటైర్ అవుతున్నారని వారందరి ప్రయోజనాలు పూర్తిగా చెల్లించబడాలంటే నెలకు కనీసం 500 కోట్లు విడుదల చేస్తేనే కొంతకాలం వరకు పూర్తి చెల్లింపులు జరుగుతాయని వాస్తవ స్థితిని రాష్ట్ర ప్రభుత్వం గమనించి పెన్షనర్ల ఆందోళనకు ముందే బకాయిలు విడుదల చేసి పిఆర్సి ని ప్రకటించి హెల్త్ కార్డుల జీవోను అమలు చేసి హాస్పిటల్స్ లిస్టు వెంటనే ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ పూర్ణచంద్రావు దుర్గాదేవి సుగుణ రాజేంద్రన్ టీ జనార్దన్ ఆర్ వెంకటనారాయణ బసవరాజు ఉపేందర్ రావు కాజా మొయినుద్దీన్ జానయ్య ఖమ్మం నగర శాఖ నాయకులు పి బసవరావు దొడ్డ రమేష్ యు వెంకటేశ్వర్లు జి ఆదినారాయణ పి నాగేశ్వరరావు గురవయ్య బాబు సత్యనారాయణ గోవిందు శంకర్రావు తోపాటు నగర శాఖ నాయకులు పెన్షనర్లు హాజరైనారు అనంతరం ఇటీవల ఉద్యోగ విరమణ చేసి సంఘంలో చేరిన సభ్యులను ఘనంగా సన్మానించారు.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సందర్శించి తనిఖీ నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి**




కల్వకుర్తి అక్షిత ప్రతినిధి కల్వకుర్తి పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డిలు ఆకస్మికంగా తనిఖీ చేశారు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సరిగ్గా అందించడం లేదని విద్యార్థులు తెలిపారు మధ్యాహ్న భోజనం వండే సిబ్బంది ప్రవర్తనతో విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఉపాధ్యాయులు మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత శాఖ అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్ కౌన్సిలర్ నాజియా మగ్బుల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రూ.70 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని

**ప్రజలకు ఇచ్చిన హామీల అమలే మా లక్ష్యం..**

**అభివృద్ధిపై ఎక్కడైనా చర్చకు సిద్ధం..**



కాజీపేట్, అక్షిత ప్రతినిధి : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 11వ డివిజన్ దత్తక్షేత్రం, కాపువాడ ప్రాంతాల్లో సుమారు రూ.70 లక్షల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పలు అంశాలపై మాట్లాడారు.నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఎలాంటి రాజీ ఉండదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అత్యవసర అవసరాలకు అనుగుణంగా ప్రతి డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రారంభించిన పనులను వర్షాకాలానికి ముందే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు చెప్పారు.

ఒకే ప్రాంతంలో రెండుసార్లు పనులు జరిగి ప్రభుత్వ ధనం వృథా కాకుండా శాస్త్రీయ ప్రణాళికతో పనులు చేపడుతున్నామని తెలిపారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రభావం లేని ప్రాంతాల్లో ముందుగా రోడ్లు, సీసీ డ్రైనేజీ నిర్మాణాలు చేపడుతున్నామని, అవసరాలను బట్టి పనులను ఏ, బీ కేటగిరీలుగా విభజించి అమలు చేస్తున్నామని వివరించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ,మాజీ ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, అధికారులు,స్థానిక కాలనీల ప్రజలు పాల్గొన్నారు.





# గొప్ప కమ్యూనిస్టు యోధుడు కాల్వ నర్సయ్య యాదవ్

**సిపిఐ సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.**




కరీంనగర్ అక్షిత బ్యూరో శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మికులకు, గిట్టుబాటు ధరల కోసం కాల్వ నర్సయ్య యాదవ్ నిర్వహించిన పోరాటాలు కార్మికుల, కర్షకుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని, ఎవ్వరికి ఎక్కడ ఆపద వచ్చినా ఆపన్న హస్తం అందించే మానవత్వం గల మహోన్నతమైన వ్యక్తి కాల్వ నర్సయ్య యాదవ్ అని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కొనియాడారు. సోమవారం కరీంనగర్ నగరం 6వ డివిజన్ బొమ్మకల్ లో కాల్వ నర్సయ్య యాదవ్ 7వ వర్ధంతి కార్యక్రమం ఆయన స్థూపం వద్ద జరిగింది. లారీ అసోసియేషన్ ఆఫీసు బైపాస్ రోడ్డు చౌరస్తా వద్ద నర్సయ్య యాదవ్ విగ్రహానికి అలాగే చిత్ర పటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో కలిసి చాడ వెంకటరెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు.ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ కాల్వ నర్సయ్య యాదవ్ హమాలీ కార్మికునిగా ఆయన ప్రస్థానం మొదలు పెట్టీ ఏఐటీయూసీ అనుబంధ సంఘమైన హమాలీ సంఘంలో చేరి కార్మికుల హక్కుల కోసం,వేతనాల పెంపు కోసం పోరాటాలు నిర్వహిస్తూ కార్మిక నాయకుడిగా ఎదిగాడని, ఉమ్మడి జిల్లాలో అనేక కార్మిక సంఘాలను నెలకొల్పి వారిని చైతన్య పరుస్తూ,కార్మిక చట్టాలను కాపాడడం కోసం,వేతనాల పెంపు కోసం అహర్నిశలు పనిచేసేవాడని,సిపిఐలో గ్రామ స్థాయి కార్యదర్శి నుండి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎదిగాడని,ప్రజల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం పాలక ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహించిన యోధుడన్నారు.కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ లో సిపిఐ పార్టీ నిర్మాణాన్ని ప్రారంభించి నియోజకవర్గం మొత్తం పార్టీ విస్తరించడానికి ఆయన ఎంతో కృషి చేశాడని,రాష్ట్రంలో గొర్రెల,మేకల పెంపకం వృత్తిదారుల సంఘం స్థాపనలో కీలక భూమిక పోషించాడని,గొర్రెల,మేకల పెంపకం దారుల సమస్యలపై,రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేశాడని వారి హృదయాల్లో కూడా నర్సయ్య యాదవ్ చిరస్థాయిగా నిలిచిన గొప్ప వ్యక్తి అని, ఆయన ఆశయాలను,లక్ష్యాలను నెరవేర్చడానికి నేటి తరం కార్మికులు,కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు కృషి చేయాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ కాల్వ నర్సయ్య యాదవ్ కమ్యూనిస్టు పార్టీ నేతగా,కార్మిక నేతగా ఉమ్మడి జిల్లాలో కార్మికుల కోసం,కర్షకుల కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవని, పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం పరితపించే వాడని,ఎవరైనా ఆపదలో ఉండి ఆయన సహాయం కోసం వెళితే వీలైనంత సహాయం చేసి అపన్న హస్తం అందించే మంచి గుణమున్న మహానీయుడన్నారు. ఈ ప్రాంతంలో కార్మికులు అధికంగా ఉన్నందున ఆయన జ్ఞాపకార్థం కార్మిక భవనం నిర్మించి నర్సయ్య యాదవ్ భవన్ గా పేరు పెట్టుకుంటే సముచిత గౌరవంగా ఉంటుందని,భవన్ నిర్మాణానికి ప్రభుత్వ భూమిని ఇప్పించేందుకు స్థానిక కార్పొరేటర్ కృషి చేయాలని శ్రీనివాస్ కోరారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సభ్యులు బోయినీ అశోక్,పైడిపల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, బీర్ల పద్మ,నలువాల సదానందం,కుటుంబ సభ్యులు కాల్వ లక్ష్మీ,శ్రీనివాస్,నవీన్ ,జ్యోతి,మల్లేశం, గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము అశోక్,సిపిఐ,ఏఐటీయూసీ జిల్లా నాయకులు జంగ తిరుపతి,సాయవేణి రాయమల్లు,తంగెళ్ళ సంపత్,ఆవునూరి రమేష్, కడారి భీరయ్య,జక్కుల ఆగయ్య, చిగుళ్ల శ్రీనివాస్, అల్లేపు రాజు,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాజకీయ పార్టీల మధ్యన

# ఆధిపత్య స్టంట్ ఫైట్లు

**మీరు ఇంత తిన్నారంటే, మీరు తిన్నారు. అని సవాళ్లు ప్రతి సవాళ్లు చేస్తున్న పాలక, ప్రతిపక్షాలు**

**ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేని కార్యక్రమాల తో కాలమెల్లదిస్తూ మీడియాలో నిలుస్తున్న రాజకీయ పార్టీలు**

**ప్రజలకు అన్నీ తెలిసినా, వారికి ఏమీ తెలియదు అనుకుంటున్న పాలక పక్షాలు**

**గుళ్ళు, బళ్ళు, హోటల్లు కావేవీ అనర్హం రాజకీయ కుస్తీ ప్రచారానికి**





**వరంగల్, అక్షిత బ్యూరో:** నీళ్లు నిధులు నియామకాలు ఆత్మగౌరవం అనే నినాదాలు మీద యువత ప్రాణ బలిదానాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం రాజకీయ నాయకుల పాలిట ఉపాధి మార్గంగా తయారయింది. స్వాతంత్రం సిద్ధించి భారతదేశానికి, తెలంగాణకు ఒక ఏడాది తేడా ఉన్నప్పటికీ గతంలో ఎప్పుడు కూడా ఇటువంటి రాజకీయ స్టంట్ ఫైట్లు జరగలేదు గత ప్రభుత్వాలు తప్పులు చేశాయి కాబట్టి మేము తప్పులు చేస్తున్నామని అవసరమైతే ఆ తప్పుల విలువ తేల్చుకునేందుకు బహిరంగంగా చర్చించుకుందాం అని సవాళ్లు విసురుకోవడం విసిరిన సవాళ్లకు ప్రతి సవాళ్లు విసరడం ప్రతిపక్ష అధికారపక్ష పార్టీలకు కొలువుగా మారింది.

ప్రజా సమస్యలు గాలికి వదిలేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా వాటి పరిష్కారం కోసం కార్యాచరణలు సమీక్ష నిర్వహించకుండా కేవలం తాము గతంలో ప్రస్తుతం చేస్తున్న పొరపాట్లను కప్పిపుచ్చుకునేందుకు అధికార ప్రతిపక్ష పార్టీలు సమయాన్ని వృధా చేస్తున్నాయని సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజలు ఆవేదన చెందుతున్నారు. గుళ్ళు బళ్ళు హోటల్లు ప్రజాక్షేత్రంలో కాదేది అనర్హం తమ కుస్తీలకు రాజకీయ ప్రచారానికి అన్నట్టు సాగుతుంది రాజకీయ పార్టీల వీధి భాగోతం. గత ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని పేరుతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కాళేశ్వరం ప్రాజెక్టు దవాఖానాలు నిర్మాణ స్థాయిలో ఉంచి చేతులు దులుపుకొని మరల ఎలక్షన్లో విజయం సాధిస్తామని నమ్మకంతో సంక్షేమ ఫలాలు ప్రజలకు అందకుండానే పలాయనం చిత్రగించాలని, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మూడు సంవత్సరాలు దగ్గరికి వస్తున్న అధికార చేతిలో ఉన్న గత ప్రభుత్వం వదిలేసిన అరకురా కార్యక్రమాలను పూర్తి చేయకుండా దీనినే బూచిగా చూపిస్తూ కాలం వెళ్లదీస్తూ సవాళ్లు ప్రతి సవాళ్లకు సిద్ధమయ్యాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజాక్షేత్రంలో పాలక పక్షాలను ప్రశ్నించకుండా కేవలం గతంలో జరిగినటువంటి విషయాలపైనే ప్రతిపక్ష పార్టీలు ఫోకస్ పెడుతూ అధికార పార్టీతో అమితుమీ తెలుసుకోవడం కోసం ప్రజల్లో అధికార పార్టీ చేసిన ప్రమాణాలను నిలబెట్టుకోలేదని నిరూపించడం కోసం కృషి చేస్తున్నాయి తప్ప క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి పోరాడడంలో ప్రతిపక్షాలు విఫలమయ్యాయని దీనిని పరిష్కరించేందుకు ఇప్పటికైనా పాలక,ప్రతిపక్షాలు ప్రజా సమస్యల పరిష్కారానికి సమయాన్ని కేటాయించి ప్రజలు తమను ఎన్నుకున్నందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సవాళ్లు ప్రతి సవాళ్లు కాకుండా ప్రజాక్షేత్రంలో తప్పులు నిలదీస్తూ ప్రజా పన్నులతో నడుస్తున్న ఈ ప్రభుత్వాలు ప్రజాక్షేమం కోసం పనిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**వరంగల్ సిపి**



**వరంగల్, అక్షిత బ్యూరో:** పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై అధికారులు, సిబ్బంది వెంటనే స్పందించి ప్రజలకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, ఆదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సోమవారం ఆమె తొలిసారిగా హనుమకొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను తనిఖీ చేసి, వాటి స్వాధీనానికి గల కారణాలు, కేసుల పురోగతి గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

తదుపరి పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు నమోదులు, ఇతర పరిపాలనా అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలను తెలుసుకుని, వారి విధి నిర్వహణపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, పోలీసులు ప్రజల సేవకులనే భావనతో విధులు నిర్వహించాల్సిన బాధ్యత ఉందన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, అందిన ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేసి రసీదు అందజేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు స్పందించారనే నమ్మకం ప్రజల్లో కలిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులను అనవసరంగా ఎక్కువసేపు వేచి ఉండే పరిస్థితి రాకుండా చూడాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో వచ్చే అత్యవసర ఫిర్యాదుల విషయంలో విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి, వెంటనే స్టేషన్ అధికారులకు సమాచారం అందించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

అలాగే శాఖాపరమైన సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను ఇకపై పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే సమర్పించాలని,

వాటి పరిష్కార ప్రక్రియను స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ పర్యవేక్షించి, బాధ్యతాయుతంగా నిర్వహించాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత, ఏసీపీలు నర్సింహరావు, సత్యనారాయణ, హనుమకొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వనపర్తి నియోజకవర్గంలో ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలు 99.87 శాతం పంపిణీ పూర్తి

**పూరించిన ఫారాలు తీసుకొని డిజిటలైజేషన్ చేసేందుకు ముమ్మర చర్యలు**

**అదనపు కలెక్టర్ రెవెన్యూ టి. వినోద్ కుమార్**




**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లాలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ టి. వినోద్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీఓ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీక్ష సందర్భంగా సి. ఈ. ఒ మాట్లాడుతూ జిల్లాలలో ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ కార్యక్రమం రేపటి లోగా పూర్తి కావాలని ఆదేశించారు. ఓటర్లకు ఇచ్చిన ఎన్యూమరేషన్ ఫారాలను సమగ్రంగా పూరించి వాటిని తిరిగి తీసుకొని డిజిటలైజేషన్ చేయాలని ఆదేశించారు. అనంతరం పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ రెవెన్యూ టి. వినోద్ కుమార్ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో 275,570 మంది ఓటర్లు ఉండగా ఇప్పటివరకు 275214 ఫారాలు (99.87) శాతం బూత్ లెవల్ అధికారుల ద్వారా ఇంటింటికి వెళ్లి ఓటర్లకు అందజేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం పూరించిన ఫారాలను తిరిగి తీసుకునే ప్రక్రియ కొనసాగుతుందని ఇప్పటి వరకు17,411 దరఖాస్తులు డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు తెలియజేశారు. ఆన్లైన్ ద్వారా బూత్ లెవల్ ఆఫీసర్ల సహాయ నిమిత్తం 291 ఫోన్ కాల్ వచ్చాయని వాటిలో 222 మందితో బి.ఎల్. ఒ లు స్పందించి తగు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1200 ఓటర్లకు మించకుండా, 2 కిలో మీటర్ల పరిధి దాటకుండా రేషనలైజేషన్ తయారు చేసే ప్రక్రియ సైతం ప్రారంభించినట్లు తెలియజేశారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఏలక్షన్ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ పారాలను త్వరగా ఆన్లైన్‌లో నమోదు చేయాలి

**ఆర్డీఓ సుబ్రమణ్యం ఆదేశం**



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్ల నుండి తీసుకొని ఆన్లైన్ లో నమోదు చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని ఆర్డీఓ సుబ్రమణ్యం బి.ఎల్.ఓ లను ఆదేశించారు. ఓటర్ల నుండి పూరించిన ఫారాలను ఇంటింటికి తిరిగి తీసుకోవాలని, ఫారం నింపడం తెలియని ఓటర్లకు బూత్ లెవల్ ఆఫీసర్లు దగ్గరుండి సహాయం చేయాలని ఆర్డీఓ, ఓటరు నమోదు అధికారి సుబ్రమణ్యం బి.ఎల్. ఒ లను ఆదేశించారు. సోమవారం ఆయన పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల్లో పర్యటించి బూత్ లెవల్ అధికారులు, సూపర్వైజర్ల పనితీరును, జిల్లాలో ఎస్.ఐ.ఆర్ కొనసాగుతున్న ప్రక్రియను పరిశీలించారు. వనపర్తి శాసన సభ నియోజక వర్గంలో ఓటర్ జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ సర్ చేయు విషయములో పెబ్బేర్ మండలం, రంగాపూర్, కంచిరావుపల్లి, శ్రీరంగాపూర్ మండలములోని కంబాలాపూర్ గ్రామాలకు సంబందించిన పోలింగ్ స్టేషన్ నెం.222, 223, 225, 252, 253, 202 పోలింగ్ స్టేషన్ లను సందర్శించి బూత్ లెవల్ అధికారులు ఎన్యూమరేషన్ ( గణన ఫారం ) ఓటర్లు కు పంపిణి చేయుచున్న కార్యక్రమాన్నీ ఆకస్మికంగా తనిఖీ చేసారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## మృతునీ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

### ఆర్థిక సహాయం చేసిన ఆర్యవైశ్య నాయకులు పాపిశెట్టి రాము



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం అవురుపల్లి గ్రామానికి చెందిన పోలే రాములు సోమవారం నాడు మృతి చెందడం జరిగింది ఇట్టి విషయం ఉప్పల ట్రస్ట్ సభ్యుల ద్వారా తెలుసుకొని ఉప్పల వెంకటేష్ అన్న ముఖ్య అనుచరుడు కిన్నెర తరుణ్ ద్వారా ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అలాగే ఆమనగల్ మున్సిపల్ 5వ,వార్డు కౌన్సిలర్ ఆర్యవైశ్య నాయకులు పాపిశెట్టి రాము మృతుని కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిస్తూ 4000/-వేల రూపాయలు ఆర్థిక సహాయం అంద చేయడం జరిగింది మొత్తం 7000/- వేల రూపాయలు మృతుడి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కిన్నెర తరుణ్ భాస్కర్ కిన్నెర మల్లేష్,పోలే చంద్రయ్యా మేస్త్రి దార్ల కృష్ణయ్య పోలే లక్ష్మయ్య గుడ్ల వెంకటేష్ మృతుని కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోటలో బాబు జగ్జీవన్ రామ్ 40వ వర్ధంతి




**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపల్ కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం జాతీయ పోలీట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు హాజరై జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయన సేవల గురించి కొనియాడుతూ ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు భారత తొలి ఉప ప్రధాని సమ సమాజ స్థాపన కృషిచేసిన కృషివళుడు అని అన్నారు. 1967, 70లో ఆహార వ్యవసాయ శాఖ మంత్రిగా ఎనలేని కృషిచేసి భారతదేశాన్ని ఆహారపు కరువు నుంచి కాపాడిన మహానుభావుడు 19774లో రక్షణ శాఖ మంత్రిగా పనిచేసే పాకిస్తాన్ నుండి బంగ్లాదేశ్ కు విముక్తి చేసిన మహానీయుడు అని అణగారిన వర్గాల అభివృద్ధికై ఎనలేని కృషిచేసిన బాబు డాక్టర్ జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కొత్తకోట మండల అధ్యక్షులు మూడవ కిషన్ నాయక్, కౌన్సిలర్లు బోయోజ్, అయ్యన్న, అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు ఇజ్రాయిల్, కృష్ణారెడ్డి, సుభాష్, బీసీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ రాములు యాదవ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పెంటన్న యాదవ్, కొత్త గంగాధర్, సత్యం యాదవ్, ఎండి వలియోద్దీన్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు పిల్లలకు స్కూల్ ఫీజుల్లో రాయితీ కల్పించాలి

### ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా

### డిఎఓ శర్మ, ఎంఇఓ ధర్మాలకు వినతి పత్రాలు అందజేత



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**ప్రైవేట్ పాఠశాలలో ఫీజు రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) నల్లగొండ జిల్లా కమిటీ పిలుపుమేరకు సోమవారం ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు కలిమెల నాగయ్య, టీయుడబ్ల్యూజె - ఐజెయు జిల్లా ప్రచార కార్యదర్శి ఎండి అస్లంల ఆధ్వర్యంలో మిర్యాలగూడ టీయూడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయం కార్యాలయం



ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ డీఎఓ జె.శ్రీనివాస్ శర్మ, మండల విద్యాధికారి డి.ధర్మానాయక్ లకు వేర్వేరుగా వినతిపత్రం సమర్పించారు.

జర్నలిస్టు పిల్లలకు పాఠశాలలలో ఫీజు రాయితీ కల్పించాలన్నారు. ఫీజు రాయితీ సర్కులర్ జారీ చేసేంతవరకు ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ టీయూడబ్ల్యూజే (ఐజేయు) అధ్యక్షుడు బాలాజీ రావు, ప్రధాన కార్యదర్శి రమేష్, సీనియర్ జర్నలిస్టులు నామిరెడ్డి నరేందర్ రెడ్డి, ఖాజా నాజీముద్దీన్, సుమన్, కిషోర్ డివిజన్ ప్రచార కార్యదర్శి కాతోజు నాగాచారి,

ఫకృద్దీన్, బండ వేణుగోపాల్ రెడ్డి, అశోక్, రాచకొండ రమేష్, సునీల్ చౌదరి, కిషోర్, శీను, కాట్రాజ్ అశోక్, నక్క శ్రీను, వెంకన్న, హరీష్ బాబు, తౌఫిక్, కట్ట బాబు, షేక్ వసీం, రాయించు నగేష్ పాల్గొన్నారు.

## 'చేంజ్ టు లెగసీ' థీమ్‌తో దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద సమ్మిట్‌కు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వానం



**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ నిర్వహణలో భాగంగా, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే మరియు ప్రభుత్ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ని సమ్మిట్ నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ ప్రతిష్ఠాత్మక సమ్మిట్ జూలై 25, 2026న హైదరాబాద్‌లోని బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్, గచ్చిబౌలిలో "జష్ట్రుఅస్త్రవ ̄శీ ాావస్త్రుఎం" అనే ప్రధాన థీమ్‌తో ఘనంగా నిర్వహించబడనుంది. సమాజంలో శాశ్వతమైన మార్పును తీసుకువచ్చే ఆలోచనలు, భాగస్వామ్యాలు, వినూత్న కార్యక్రమాలు మరియు సామాజిక ప్రభావాన్ని పెంపొందించే అంశాలపై ఈ సమ్మిట్ వేదికగా నిలవనుంది.

ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమ్మిట్‌కు హాజరవుతున్నట్లు ధృవీకరించడమే కాకుండా, "విద్య " అనే అంశంపై ముఖ్య వక్తగా తన ప్రసంగాన్ని అందించేందుకు అంగీకరించారు.విద్య ద్వారా సమాజ రూపాంతరం, యువత సాధికారత, ప్రభుత్వం--కార్పొరేట్--స్వచ్ఛంద సంస్థల సమిష్టి భాగస్వామ్యంతో విద్యా రంగంలో సాధించగల దీర్ఘకాలిక మార్పులపై ఆయన తన ఆలోచనలు, అనుభవాలను పంచుకోనున్నారు. ఈ సమ్మిట్‌కు దేశంలోని వివిధ రంగాలకు చెందిన 300 మందికి పైగా కార్పొరేట్ నాయకులు, 1,200కు పైగా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సి ఎస్ ఆర్ నిపుణులు, విద్యావేత్తలు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు మరియు ప్రభుత్వ ప్రముఖులు హాజరుకానున్నారు. సమాజ అభివృద్ధికి తోడ్పడే కొత్త భాగస్వామ్యాలు, వినూత్న ఆలోచనలు మరియు ప్రభావవంతమైన సి ఎస్ ఆర్ కార్యక్రమాలకు ఈ సమ్మిట్ ఒక కీలక వేదికగా నిలవనుంది.ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ వినిల్ రెడ్డి అడుదొడ్ల, సమ్మిట్ నిర్వహణ బృంద సభ్యులు జతిన్ జహంగీర్ మరియు రాజేశ్వర్ రెడ్డి మట్టా పాల్గొన్నారు. వారు యెన్నం శ్రీనివాస్ రెడ్డి కి సమ్మిట్ విశేషాలను వివరించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఆయన భాగస్వామ్యంపై కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రభుత్వ వ్యవస్థలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, "జష్ట్రుఅస్త్రవ ̄శీ ాావస్త్రుఎం" అనే భావనను శాశ్వత సామాజిక మార్పుగా మలచేందుకు బలమైన భాగస్వామ్యాలను నిర్మించడం

## ఇందిరమ్మ ఇళ్లతో పాటు మౌలిక వసతుల అభివృద్ధి

### ఝురి బిలో ప్రగతి పథం

### రూ.11 లక్షల సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి, సర్పంచ్ కమలాబాయి బాబన్నకు గ్రామస్తుల హ్యాట్సాఫ్, ఉప సర్పంచ్ స్వప్న అనీల్ సహకారం అభినందనీయం







**నిర్మల్ అక్షిత బ్యూరో, జూలై 6:--**నిర్మల్ జిల్లా తానూర్ మండలం పరిధిలోని ఝురి బి గ్రామం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోంది. ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఆదర్శ ప్రజాప్రతినిధిగా నిలుస్తున్న గ్రామ సర్పంచ్ కమలాబాయి బాబన్న పై గ్రామస్తులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కమలాబాయి బాబన్న, ఉప సర్పంచ్ స్వప్న అనీల్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు జెల్లవార్ గంగాధర్, పంచాయతీ కార్యదర్శి జాదవ్ విక్రమ్ పాల్గొని లబ్ధిదారులతో కలిసి భూమిపూజ నిర్వహించారు.అదే సందర్భంగా గ్రామంలో సుమారు రూ.11 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు పనులు పూర్తికావడంతో ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. గ్రామంలో మెరుగైన మౌలిక వసతుల కల్పన, రహదారుల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో సర్పంచ్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని గ్రామస్థులు కొనియాడుతున్నారు.

"పల్లె అభివృద్ధే నా లక్ష్యం" అనే నినాదాన్ని కార్యరూపంలో చూపిస్తూ గ్రామ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్న సర్పంచ్ కమలాబాయి బాబన్నకు గ్రామ ప్రజలు "హ్యాట్సాఫ్ సర్పంచ్" అంటూ అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల విజయవంతమైన అమలులో ఉప సర్పంచ్ స్వప్న అనీల్ సైతం పూర్తి సహకారం అందిస్తూ గ్రామ పాలనలో సమన్వయంతో పనిచేస్తున్నారని స్థానికులు ప్రశంసించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజల సమిష్టి కృషితో ఝురి బి గ్రామం ఆదర్శ గ్రామంగా రూపుదిద్దుకుంటోందని పలువురు అభిప్రాయపడ్డారు.